# సుడిగాలి

ప్రపంచానికే అర్థం కాని వ్యక్తి.

అసలు అర్థం కాని వ్యక్తులంటూ నవలల్లోనే కాని వాస్తవిక జీవితాల్లో తటస్థిస్తారా అనుకునేవాడిని. కాని అతణ్ణి చూచినప్పటి నుంచి అతన్ని అర్థం చేసుకోవడంతోనే సరిపోతోంది నాకు.

గదిలో కూర్చుని యేదో వ్రాసుకుంటున్నాను. బయట సుడిగాలి వీధిలో దుమ్మంతా లేపుతూ రేగుతోంది. అప్పుడప్పుడు కిటికీలోంచి ఒక సారి లోపలికి కూడా తొంగి చూచి మొహంనిండా దుమ్ము పూసి మరీ పోతోంది. లేచి కిటికీ తలుపులు మూసి, వీధి తలుపులు వేసి వద్దామనుకుంటోంటే, గబగబా తలుపు త్రోసుకుంటూ లోపలికి వచ్చాడతను.

వచ్చినవాడు కూర్చోకుండానే "అలా బజారుకు పోయివద్దాం రా!" అన్నాడు.

"అలాగే బయట అంతా దుమ్ముదుమ్ముగా వుంది. ఇంట్లో కూర్చోటమే కష్టంగావుంటే బయట కెలా రమ్మంటావ్?" అన్నా ఆశ్చర్యంగా.

"ఓహో ఈ దుమ్ముకే భయపడి యింట్లో దూరి కూర్చున్నావా? నేను వచ్చిం దిప్పుడే దుమ్ములోనే కదా! అసలు మన బ్రతుకుల్లో అంతా దుమ్మే! ఆ దుమ్ముకే భయపడి తప్పించుకు పారిపోయినందువల్ల ఫలితం శూన్యం. ఆ దుమ్మును చీల్చుకొని అవతలి గట్టుకు చేరినప్పుడే స్వేచ్ఛావాయువు లభిస్తుంది."

ఇంకేం సమాధానం చెప్పటానికి నాకు తోచలేదు. అస లతని తీరే అంత. తనేమన్నా అన్నాడంటే అదిచేసి తీరవలసిందే. ఎన్ని అడ్డంకులున్నా అన్న పని మాత్రం అయిపోవాలంటాడు. ఇక తనితో వాదించి లాభం లేదు.


శ్రీ తంత్రవహి వెంకట్రావు

ఎలాగూ తప్పదు గదా అని వెంట బజారుకి బయలుదేరాను.

నాకంత యిష్టం లేకపోయినా అతని వెంట వెళ్ళాల్సి వచ్చింది. వీధిలో యింకా అక్కడక్కడ దుమ్ము లేస్తూనే వుంది. ఏమీ మాటాడకుండా మౌనం ఆరాధిస్తూ అతని వెనకనే నడుస్తున్నా! అతనూ యేదో



నీడలు — ఫోటో: శ్రీ ఉదయభాస్కర్



మేడలు (గిరివార్ కొండపై జైనాలయాలు) —ఫోటో: శ్రీ పి. అనంతరెడ్డి

ఆలోచిస్తూ మౌనంగానే వున్నాడు. నెమ్మదిగా బజారు వీధి మసీదు జంక్షన్ వద్దకు వచ్చాం. అతనక్కడ ఆగాడు.

నేనూ ఆగాను.

"అదిగో అలా చూడు!" అన్నాడు మోహాత్తుగా.

అప్పుడే సిటీ సర్వీసు ఆగింది. అందులోనుండి పద్దెనిమిదేళ్ళ యువతి చేతిలో పుస్తకాలతో దిగుతోంది. అంతా సాదాగానే వుంది. ఏమంత చూడాల్సిం పెద్ద సవ్యనాగరికతా లావణ్య లక్షణా లేమీ నాకు కనిపించలేదు. శరీరం కళ్లు మిరుమిట్లుగొలిపే మేలిమి బంగారుఛాయ కూడా కాదు. ఏదో చామనఛాయ అనవచ్చు. కట్టిన చీర కూడా అధమం జార్జెట్ కాదు. ఏదో లేతరంగు నేతచీర. కాని అతను చూడమన్నాడు. అలా చూశాను. ఆమె కనిపించింది. అయినా ఆమె కొంచెం సహజంగా, అందంగా వుంటుందనే ఒప్పుకోవాలి.

"అందంగా వుంది కదూ?" అన్నాడు సూటిగా ప్రశ్నిస్తూ నా కళ్ళల్లోకి చూస్తూ.

నాకు నవ్వు వచ్చింది. కాని అతని కళ్ళల్లోకి చూస్తే ఆశ్చర్యమేసింది. అతను నవ్వుతూ నన్ను కేళాకోళి చూడుతున్నాడనుకున్నా. అయినా ఆడవాళ్ళ విషయంలో అతనికెటువంటి అలవాటూ లేదు. కాని అతని కళ్లు అతి ఉత్సాహంతో అదోవిధమైన తేజస్సుతో మెరుస్తున్నాయి. "అందంగా వుంది కదూ" అన్న అతని ప్రశ్నలో ఏదో వుద్రేకం వుట్టిపడుతోంది.

ఇంక నవ్వలేకపోయాను. అతని అప్పటి ప్రవర్తన నాకంతు చిక్కలేదు. ఎవరయినా ఆడవాళ్లు కనిపిస్తే తల వంచుకు వెళ్ళిపోయే —వాడేనా యితడు అనిపించింది. నేను కాలేజీ గర్ల్స్‌ని రొడిపిస్తోంటే నెమ్మదిగా నాకు చివాట్లు వేసి ఆ కార్యక్రమంనుండి మరలింపచేసేవాడు. "అది కాదు. ఆ పిల్ల ఒంటికి నంటి పెట్టుకున్న బుష్‌కోటు వేసుకుందోయి సిగ్గులేకుండా— ఇది యీ వేళ నన్ను జార్జెట్ లోపల లంగా కనిపించేలా!—అది అలా వేసుకొచ్చి నన్ను జాకెట్టులోంచి ఎగ్జిబిట్ చేస్తోందోయి—" అంటూంటే వాళ్ళ జోలి మన కెందుకు పోనిద్దూ అనేసేవాడు. అటువంటి ఆ—రా వేనా యీ వేళ యింత మోహాత్తుగా ఒక అమ్మాయిని గూర్చి, అపరిచితయైన ముక్కూ మొగం యెరుగని అమ్మాయి అందాన్ని గూర్చి ప్రస్తావించటం చాలా ఆశ్చర్యం గొలిపింది నాకు.

అదే మొదటిసారి అతని నోటివెంట ఒక అమ్మాయి అందాన్ని గూర్చి ప్రస్తావన వినటం.

"ఏం చిక్కిపోతున్నావా? అట్నే చేశే

SEX, MARRIAGE AND HEALTH

*Yogic Asanas For Health & Vigour*, by Dr. V. G. Rele (44 Illus.) Rs. 3-12.

*Law of Marriage & Divorce in India, by N. H. Jhabvala, Rs. 3.*

*A Guide for the Tuberculous Patient*, by Dr. Erwin & Dr. Sweany. Rs. 3-12.

*Scientific Curiosities of Sex Life.* by Dr. R. J. Mehta. Rs. 5-8.

*Scientific Curiosities of Love-Life & Marriage*, by Dr. Mehta. Rs. 5-8.


*Ideal Sex Life*, by Dr. A. P. Pillay (Illustrated). Rs. 5.

*Marriage & Family Problems & How to solve Them*, by J. Anthony. Re. 1-14.

TARAPOREVALA'S

*"Treasure House of Books,"*

210, HORNBY RD., BOMBAY-1.



# అదృశ్య సమావేశం

— ఫోటో :
శ్రీ కె. సుబ్బారావు

నే నెవరికీ చిక్కలేదే! చిక్కులేంచే యీ నవ పథాలని చూస్తున్నా!"

"ఏమిటి మహాశయా! యిలా నేడాం తంలో దిగేవు?"

అతనింకా అటే ఆ అమ్మాయి వైపే చూస్తున్నాడు.

"పోనివ్వూ వాళ్ళ జోలి మన కెందుకూ!" అన్నా నవ్వుతూ అతని ధోరణిలో నే.

"మనకు కాకపోతే వాళ్ళకు చెప్పకనా?" అన్నాడు కొంచెం సీరియస్ గా.

"అయితే యేమంటావు?" అన్నా.

చిన్న చిరునవ్వు నవ్వి వూరుకొన్నాడు.

"ఠ బాబూ! స్త్రీ రూపం రూపమేనా అంటారు" అన్నా కాస్త కవిత్వ ధోరణిలో అతనెంతవరకూ పోతాడో చూద్దామని.

"అదేనోయి — పిపాస — పిపాస — తీరని పిపాసే కనక లేకపోతే మహామహా కవులు నైతం ఆ ప్రేమ ప్రబంధాలను సృష్టించగలిగే వారే కాదు. కాళిదాసుని మహా కావ్యం జనించేది కాదు. అంతెందుకు! అజంతా సుందరుల అమూల్యమైన, అనంతమైన అందాన్ని అనుభవించి, ఆనందించే అవకాశమే చిక్కేది కాదు......"

ఇంకేమన్నా చెప్పగోడితే యీ వుపన్యాసంలో వ్యాపరి సులుపుతుందో లేదో అని భయం వేసి నెమ్మదిగా నిరోయాలంచికి తీసుకుపోయాను. బలవంతం మీద. సర్వరు రెండు కాఫీలు పెట్టి వెళ్ళాడు.

కాఫీ కప్పులో స్పూన్ పెట్టి నగధ్యానంగా యేదో ఆలోచిస్తున్నాడు. దేనినో దీక్షంగా మానంగా ఆరాధిస్తున్నాడు. అతని తపస్సును భంగం చెయ్యడమెందుకని నేనూ పల్కరించకుండానే కాఫీ తీసుకొంటున్నా. అతను చాలసేపటికి వులిక్కిపడి యీ ప్రపంచంలో పడ్డాడు. గబగబా చల్లారిన కాఫీ కాస్త చప్పరించి ఇప్పుడే వస్తానంటూ అక్కడి నుండే యెక్కడికో వెళ్ళిపోయాడు.

నేను ఆలోచిస్తూ తిన్నగా గదికి వచ్చేశాను.

ఆ మర్నాడు సరిగా అదే వేళకు వచ్చిందే జంక్షను దగ్గరకి తీసుకువచ్చాను. ఎప్పటిలాగే అదే బస్సు ఆగింది. అదే అమ్మాయి దిగుతూంది. అటే చూపించాను.

"ఏమిటిదంతా?" అన్నా.

"నూనాకర్షణ" అన్నాడు.

"అంటే?"

"అదేనోయి ఎట్లాగా రేకులు విచ్చి మునిమునిగా నవ్వులు నవ్వుతూ యౌవనం పొంగిపోతూన్న పద్మం తుమ్మెదల్ని చేరమని పిలుస్తుంది...."

"బాబూ యిదంతా కవుల లక్షణం" అన్నా నవ్వుతూ.

"అవునోయి. ప్రతి జీవిలోని అణువణువు వీలైనంత వుత్కృష్ట పరిణామం చెందటానికి కొట్లాడుతుంది. అలా ఒక వుద్యమం లేవదీస్తాయి. వాటి వుద్యమం ఒక నిర్ణీత పరిణామానికి వస్తే దాన్ని యౌవనమంటాము. అప్పుడే ఆ దేహానికి యౌవనం ప్రాప్తిస్తుంది. ఆ ప్రాప్తించిన దేహం రెండవ దేహసంపర్కంతో సార్థకత చెందడానికి నరనరమూ, అణువణువున రేకెత్తించే విప్లవాత్మక వ్యాకోచాన్నే ప్రేమ అంటాను......" అని అన్నాడు. అన్నాడు అనటంకంటే అలా వుపన్యసించాడంటేనే బాగుంటుంది. కాని —

అతనిలో యింత నిగూఢమైన ప్రేమాగ్ని యింత కాలం నుంచి దాగున్నదనుకోలేదు. ప్రేమను, దాని స్వరూపాన్ని గూర్చి యింత చర్చించగల్గిన యితనేనా అలా ఆడవాళ్ళంటే అంతలా అసహ్యించుకొనేవాడు. ఆడవాళ్ళు కనిపిస్తేనే రామరామా అని మంత్రం జపించి ముక్కు మూసుకునే ఆ — తానేనా యితడు.

"అయితే యేమిటి?" అన్నా.

"ఏముంది. ఆ మెను నేను ప్రేమిస్తున్నా! పండి పరిపక్వమైన పండును చూస్తూ చూస్తూ వూరుకొంటే రాలి చివరకి మట్టిలో కలిసిపోతుంది. పండిన పండును చూస్తూ నేనూ వూరుకోలేను. నాలుకకు కోరికలేనా... విడిచి విప్పారి వాసనలు వెదజల్లుతూన్న గులాబిని చూచి వాసన చూడకుండా యేవగించుకొని దూరంగా పారిపోయే యే మూర్ఖుడైనా వుంటాడా?"

"అయితే అందరూ ప్రేమించగలరా?" అన్నా అనుమానాస్పదంగా అతని కళ్ళలోకి చూస్తూ.

"ఎందుకు ప్రేమించలేరు. ప్రేమించలేని వాళ్ళు పతితులు. మూర్ఖులు. వాళ్ళలో శారీరకంగా గాని మానసికంగా గాని పరిణామం రాలేదన్నమాట. సుళ్ళో రాయికి వాళ్ళకు తేడా యేముంది? జీవితంలో యెప్పుడూ దేనినీ ప్రేమించలేనివాని జీవితం వ్యర్థం—నిస్సారం—నిర్జీవం—వాళ్ళకు బాల్య యౌవన వార్ధక్య దశలుండవు. చివరికి పశుపక్ష్యాదుల్లో సయితం అత్యున్నత స్థాయి నందుకోగలిగిన యీ ప్రేమను జీవితంలో యెరుగనివాడు పచ్చి జడుడు....పరిణామం లేని పట్టి బండరాయి. వానికి మానవజీవకోటిలో స్థానం లేదు."

"ప్రేమించవచ్చు కాని ప్రతిఫలం?"

(మిగతా 5వ పేజీలో

# ★ సుశీల పెళ్ళి ☆

(8 వ పేజీ తరువాయి)

"మనం ప్రేమించటం మన విధి. ప్రతిఫలం కృషి మీద ఆధారపడి వుంటుంది. ఒకరిని ప్రేమించ లేక పోవటం కేవలం అసమర్థత."

......................

రెండువారాలు ఎలా వెళ్ళాయో అంతు తెలియ లేదు. ఏరోజు కారోజే యెప్పుడు వస్తాడో అని యెదురు చూసేవాడిని.

మళ్ళీ ఆ వేళ అదే గదిలో కూర్చుని వ్రాసు కొంటున్నా. వీధిల్లో నుడి గాలి అలాగే ఆ రోజుమాదిరిగానే వుంది. కాని యీసారి దుమ్ము లోపలికి తొంగి చూడటం లేదు.

నా వెనకాల యెవరిదో అడుగుల చప్పుడు వినిపించింది నెమ్మదిగా. వెనకకు తిరిగిచూశా. అతనే కాని అదోలా వున్నాడు. ఆనాటి వుత్సాహం అతనిలో కనిపించటం లేదు. ఆ నాటి తేజస్సు ఆ కళ్ళల్లో యెంత వెదికినా గోచరించటం లేదు. ఆ కళ్ళు పీక్కుపోయి పేలవంగా, నిర్జీవంగా, నీరసంగా, దేని కోసమో శూన్యంలో కాల్లో వెతుక్కుంటున్నాయి.

వేడికి వేడికి వేసారి విసిగి అలసిపోయిన ఛాయలు కనిపిస్తున్నాయి అతని నేత్రాల్లో.

"ఏమిటి యిలా వున్నావ్. ఈమధ్య సరిగా కనిపించటం మానేశావ్?"

"ఏదో వున్నానులే! ఏం బాగ లేనా?"

"ఇలా చిక్కిపోతున్నావేమిటి అని నే నడిగేది?"

"అవునోయి! అదే శరణ్య మనిపిస్తోంది. ఈ మనస్సుకిక శాంతి కావాలంటే ఆ వేదాంతి లోకాలలో కాని దొరికేటట్టు లేదు. ఏదో మన పిచ్చిగాని. అన్నీ మనం చెయ్యగలం అని అనుకొంటాంగాని ఒక్కటీ మనవల్ల జరగదు."

"ఏమిటిలా వచ్చి వచ్చి వేదాంతంలో పడ్డావ్?"

"అదేనోయి. అదే వేదాంతం! దాన్ని మనం అర్థం చేసుకోగలిగితే యిన్ని దుఃఖాలు ఇన్ని బాధలు అనుభవించవలసి నవసరం వుండదు గదా."

"నీ వేదాంతాని కో నమస్కారంగాని నీలాటి వాళ్ళకే చెప్పాడు చలం. స్వర్గం వస్తుందని గంగలో దూకమని."

"అదే మెరుగేమో! నిత్యం యింత పాపం మూటకట్టుకుంటూ, ప్రతి క్షణం యింత దుఃఖం ప్రోగుచేసుకొంటూ, బుజాన్ని మోసుకొంటూ బ్రతుకునీడ్చేకంటే అదే మెరుగేమో!"

"అయితే ఆ పని చెయ్యవచ్చు కాని అసలు సంగతి చెప్పు. నీ రోమేన్స్ యేమయింది."

"ఏమవుతుంది?"

"నిన్ను చూస్తేనే తెలుస్తోందిలే!"

"ఏమిటి తెలిసింది. సర్వం తెలుసు ననుకోవటం పట్టి మూర్ఖం. అంతా తెలుసుననుకునే బురదలో కాలు వేస్తాం."

"ఈ రెండువారాల్లో యింతగా మారి పోయావు. కొంపదీసి సన్యాసం తీసు కున్నావా యేమిటి?"

"ఒక విధంగా అంతే!"

"నీ ప్రేయసి వ్యవహారం అంతా యేమయి నట్టు."

"ప్రేమించడానికి, ప్రేమింపబడడానికి ఒక అర్హత వుండాలోయ్. ఎంత అందంగా వున్నా, ఎంత ఆకర్షణగా వున్నా సువాసన, మకరందం లేని కాగితం పువ్వుపై తుమ్మెద వాలుతుందా? దాని కుండవలసిన యోగ్యత వాసన మకరందం. అందుకే ఒక యోగ్యత వుండాలి......" అంటూ హఠాత్తుగా లేచాడు. మళ్ళీ వస్తానంటూ నా మాటైనా వినిపించుకోకుండా యెక్కడికో వెళ్ళి పోయాడు.

అతను పూర్తిగా మారిపోయాడు. అతను సంపూర్తిగా ప్రేమ అయస్కాంత క్షేత్రం లోకి లాగబడ్డాడు. ఆ క్షేత్రంలో ప్రవేశిస్తే మరు క్షేత్రంలో అడుగు పెట్టినట్లే. ఆ ప్రేమ అయస్కాంత క్షేత్రంలో ప్రవేశించినవాళ్ళు ఆ పద్మవ్యూహాన్ని చీల్చి చెండాడి తిరిగి ప్రపంచంలోకి రావడం అనేది అనుమానా స్పదమైన విషయం, అసంభవం కూడా నేమో? అయినా స్త్రీలంటే పురుగుల్లా అసహ్యించు కొనే యీ అసాధారణ వేదాంతిలో యింత నిగూఢ ప్రేమ, యింత ప్రగాఢతత్వం యిన్ని నాళ్ళూ యెక్కడ దాగుందా అని.

నెల్లాళ్ళ తర్వాత మళ్ళీ కనిపించాడు. ఇది వరకు యిప్పటికి చాల తేడావచ్చిందివ్యక్తిలో. మళ్ళీ యిదివరకటి వుత్సాహం ఆ నేత్రాలలో, తేజస్సు, శరీరంలో కాంతివచ్చాయి. వస్తూనే నవ్వుతూ కుర్చీ లాక్కుని కూర్చున్నాడు.

"అలా వెళ్దాం రమ్మనమని పిలువలేదా అని ఆలోచిస్తున్నాను. కాని అటువంటి ప్రయత్నమేమీ లేకుండానే కుర్చీలో వెనక్కి వంగి నెమ్మదిగా యీల వేస్తూ టేబిలుమీది విసనకర్రతీసి విసురుకుంటున్నాడు.

"ఏమిటోయి విశేషం వుషారుగా వుంది" అన్నా.

దానికి జవాబుగా జేబులోంచి కవరుతీసి నా కిచ్చాడు. పైన నా అడ్రసువుంది. కవరు విప్పి లోపల చూశాను. లోపల పసుపు పచ్చని రంగులో చుట్టూ యెర్రని బోర్డరుతో అచ్చుపసుపు రాసువున్న, పెళ్ళికూతురులా ముద్దు వస్తున్నది శుభలేఖ. వుత్సాహంగా పైకెత్తి చదివేను. వరుడు ప్రభాకరం—వధువు సుశీల. కాని నాకు అంతా అయోమయమై పోయింది. ఎంత వుత్సాహంగా పైకి తీశానో అంత నీరసంగానే కార్డు టేబిలుమీద పడి పోయింది.

"ఏమిటిది?" అన్నా.

"పెళ్ళి......" అన్నా డుత్సాహంగా.

"నీకా!" అన్నా నొక్కుతుండే.

"కాదు సుశీలకు!"

"ఈ సుశీల యెవరు?"

"నే ప్రేమించిన యువతి......"

"ఈ ప్రభాకరం?"

"నీలాటి స్నేహితుడు." అన్నాడు నవ్వుతూ.

నాకు మరీ అయోమయమై బుర్ర తిరగడం ప్రారంభించింది. కొంపదీసి మతి కాని పోయిందా వీనికి అనిపించింది.

"అయితే! నువ్వు ప్రేమించిన యువతిని యింకొకడెవడో పెళ్ళి చేసుకొంటూంటే నీ కెందు కింత వుత్సాహం?"

"నే ప్రేమించిన వ్యక్తికి పెళ్ళవుతోంటే నాకు కాకపోతే యింకెవరికి వుత్సాహం?"

"అయితే నువ్వు పెళ్ళి చేసుకోవా?"

"నా కా— పెళ్ళి...." అన్నాడు వైరాగ్యంగా. క్షణకాలం యేవో నీలిఛాయ లా తని మొగంలో వ్యాపించి మాయమైపోయాయి. కాని వెంటనే నవ్వేశాడు.

"అయితే ఆ జన్మ బ్రహ్మచర్యం" అన్న మాట. అయితే వుద్దేశ్యం యేమిటి? కొంప దీసి యీ పెళ్ళి కుదిర్చింది కూడా నువ్వే నేమిటి?"

"అదో విధంగా అంతే!......"

"అది కాదోయ్. ఏమిటిదంతా వింతగా వుంది. వింటూన్నకొద్దీ బుర్ర వేడెక్కి పోతోంది."

"వింత యేముంది. సుశీల పెళ్ళి...నువ్వు తప్పకుండా రావాలి." అని నవ్వుతూ లేచి వుషారుగా వెళ్ళిపోయాడు.

కాని నాకు మాత్రం అదంతా ఒక స్వప్నంలా తోచింది, కరిగిపోయిన కలలా కదలిపోయింది. రోజూ అతను వస్తూ వుంటాడు.

"ఏమిటోయి?" అంటే.

"అంతా స్త్రీ రూపం. రూపపిపాస— తనకు కావలసిన లక్షణాలు కనిపించిన స్త్రీ కనిపిస్తే, ఆమె రూపంకోసం, ఆమె వెంట వెర్రివానిలా పరుగు పెడతాడు అంతే!"

"ఏమిటోయి నాకేం అర్థం కావటం లేదు" అంటే.

"సుశీల పెళ్ళి......" అంటాడు. ★